# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 26, నవంబరు, 2014

గజ్వేల్ టౌన్‌లో రెండు ఎకరాల విస్తీర్ణంలో 2000 మంది పట్టే విధంగా ఆడిటోరియం నిర్మించనున్నట్లు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ప్రకటించారు. ఆడిటోరియం నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ జరపాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అదేవిధంగా గజ్వేల్‌లో ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే చోట నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. బుధవారం సచివాలయంలో టూరిజం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బిపి. అచార్య, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌బొజ్జలతో సమీక్ష నిర్వహించారు.

---------------------------------------------------------------

సోలార్ విద్యుత్‌కు సంబంధించిన టెండర్లు ఖరారు చేసే విషయంలో తుది నిర్ణయం చేయడానికి, ఉద్యోగుల పిఆర్‌సికి సంబంధించిన విషయాలను కూడా ముఖ్య కార్యదర్శుల కమిటీకి బాధ్యతలను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అప్పగించారు.

---------------------------------------------------------------

ఆర్ అండ్ బి, పంచాయతిరాజ్, ఇరిగేషన్ తదితర శాఖల్లో పని ఎక్కువగా ఉన్నందున ఆయా శాఖల్లోని ఉద్యోగులు వేరే చోటికి డెప్యూటేషన్ వెళ్లినట్లయితే వెంటనే వారిని తిరిగి మాతృ సంస్థకే రప్పించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశించారు.

---------------------------------------------------------------

వ్యవసాయ కరియట్లలో వినియోగించే ట్రాక్టర్లు కేజి వీల్స్‌తో అలాగే రోడ్లపైకి రావడంతో రహదారులు త్వరగా పాడవుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. కేజి వీల్స్ కలిగిన ట్రాక్టర్లను రోడ్లపై తిప్పకుండా ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని, ఇందుకు ప్రజలు చైతన్య వంతులు కావాలని చెప్పారు. ఇలాంటి చర్యలు పునరావృతమైతే కేసులు పెట్టాలని పోలీసులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

---------------------------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం